ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
ఎడిటర్ : నాగేంద్ర పేజీలు : 4 సంపుటి : 1 - సంచిక 214 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ బుధవారం 13- 11 - 2024 వెల-2



## ఎమ్మెల్యేలతో తన అనుభవాలు పంచుకున్న సీఎం

అమరావతి ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్):

**ఇవాళ ఏపీ అసెంబ్లీ సమావేశాలకు విరామం**

**ఎమ్మెల్యేలకు బడ్జెట్ పై అవగాహన కార్యక్రమం**

**తెలుగు రాష్ట్రాల్లో తానే సీనియర్ ఎమ్మెల్యేనన్న చంద్రబాబు**

**ప్రతి రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటానని వెల్లడి**

-మిగతా2లో

ఇవాళ ఏపీ అసెంబ్లీ సమావేశాలకు విరామం కావడంతో ఎమ్మెల్యేలకు బడ్జెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎమ్మెల్యేల శిక్షణ తరగతులకు సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పార్లమెంటరీ రీసెర్చ్ స్టడీస్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తన రాజకీయ జీవితంలోని అనుభవాలను ఎమ్మెల్యేలతో పంచుకున్నారు.

రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడం, విలువలకు కట్టుబడి ఉండడం, ప్రజా ఉపయోగ రాజకీయాలు చేయడం వంటి అంశాలపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు రాష్ట్ర సంపదగా తయారు కావాలని అభిలషించారు. ప్రజా సమస్యల వేదికగా అసెంబ్లీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. "తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న శాసనసభ్యులందరిలో నేనే సీనియర్. ప్రతి రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటాను. అసెంబ్లీ సమావేశాలను ప్రతి ఎమ్మెల్యే సీరియస్ గా తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఇక, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... ప్రశ్నోత్తరాలు, జీరో అవర్, స్వల్పకాలిక చర్చలు తదితర అంశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన కల్పించారు.

## లగచర్ల ఘటన.. 55 మంది అరెస్ట్

ఫార్మాసిటీ భూముల కోసం అభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై రైతుల దాడి


కర్రలు, రాళ్లు, చెప్పులతో విరుచుకుపడిన గ్రామస్థులు

లగచర్లలో భారీ బందోబస్తు.. ఇంటర్నెట్ సేవల నిలిపివేత

2లో



### పోలీస్ శాఖకు పూర్వ వైభవం: హోంమంత్రి అనిత



పోలీస్ శాఖకు 2024- 25 బడ్జెట్‌లో రూ.8,495 కోట్ల కేటాయింపు

గత ప్రభుత్వ పాలనలో అర కొర సౌకర్యాలతో పోలీసులు ఎన్నో కష్టాలు పడ్డారన్న హోంమంత్రి

రాష్ట్రంలో కొత్తగా 4 స్పెషల్ పోలీస్ బెటాలియన్లు ఏర్పాటు చేస్తామన్న మంత్రి అనిత

### చీఫ్ విప్ లు, విప్ లను ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

అసెంబ్లీలో చీఫ్ విప్ గా జీవీ ఆంజనేయులు

మండలిలో చీఫ్ విప్ గా పంచుమర్తి అనురాధ

అసెంబ్లీలో 15 మంది... మండలిలో ముగ్గురు విప్ ల నియామకం

వివరాలు 2లో



### మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం



ఎన్డీయే కూటమి కోసం ప్రచారం చేయనున్న ఏపీ డిప్యూటీ సీఎం

బీజేపీ కూటమిని గెలిపించాలని మహారాష్ట్ర ఓటర్లను కోరనున్న పవన్

తెలుగు వారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ నెల 16, 17 తేదీల్లో ప్రచారం

2లో

మహారాష్ట్ర పల్లె వెలుగు న్యూస్



## జగన్‌ది సైతాన్ సైన్యం



**వైసీపీ అధినేత జగన్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల నిప్పులు చెరిగారు. బడ్జెట్ సమావేశానికి కూడా జగన్ ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపే బాధ్యత జగన్‌కు లేదా అని నిలదీశారు. అసెంబ్లీకి వెళ్లకుంటే రాజీనామా చేయాలని షర్మిల కోరారు.**

-మిగతా2లో

విజయవాడ ప్రతినిధి. నవంబర్ 12 .(రిపబ్లిక్ న్యూస్):

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డిపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సెటైర్లు గుప్పించారు. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా జగన్ అదే పాట పాడుతున్నారని విమర్శించారు. జగన్‌ను ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని విషయం గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు అసెంబ్లీకి వెళ్లాలి కదా అని ప్రశ్నించారు. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని, మైకు ఇవ్వరని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. జగన్ పార్టీకి గతంలో 151 సీట్లు ఇస్తే ప్రజలను అన్ని విధాలా మోసం చేశారని వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు.

### జగన్ మాట తప్పాడు..

"మద్యపాన నిషేధం, పోలవరం, అమరావతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో జగన్ మాట తప్పాడు. అందుకే ప్రజలు 11 సీట్లే జగన్‌కు ఇచ్చారు. మీరు అసెంబ్లీకి వెళ్లి ఎమ్మెల్యేగా మాట్లాడాలి కదా.


మేము అధికారంలోకి రాకుంటే అసెంబ్లీకి వెళ్లమని అప్పుడు చెప్పలేదే. మీకు ప్రజలు ఓట్లు వేసింది అసెంబ్లీకి వెళ్లమనే కదా. ప్రజల తరపున గెలిచిన వారు అసెంబ్లీకి వెళ్లాలి. ఇది సరైన విధానమా... మీరు సభను అవమానిస్తున్నారా. నిన్న బడ్జెట్ సమావేశానికి కూడా వెళ్లలేదు. ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపే బాధ్యత జగన్‌కు లేదా. అసెంబ్లీకి వెళ్లకుంటే మీరు రాజీనామా చేయాలి. మళ్లీ అసెంబ్లీకి వెళ్లమని చెప్పి ఎన్నికలకు వెళ్లండి. అప్పుడు ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారు. వైసీపీ ఎమ్మెల్యేలు అందరూ అసెంబ్లీకి వెళ్లాలని కాంగ్రెస్ పక్షాన లేఖ రాశాను" అని వైఎస్ షర్మిల గుర్తుచేశారు.

### మంత్రి లోకేశ్ కృషితో రాష్టానికి మరో భారీ పెట్టుబడి

రూ. 65 వేల కోట్ల పెట్టుబడులకు రిలయన్స్ ఎనర్జీ సంసిద్ధత

నేడు సీఎం చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం

వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మంత్రిగా లోకేశ్ లక్ష్యం



## బీజేపీని కుక్కతో పోల్చిన మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్




బీజేపీని కుక్కలా మార్చే సమయం ఆసన్నమైందన్న నానా పటోలే

ఓబీసీలంటే బీజేపీకి ఎంతమాత్రమూ గౌరవం లేదన్న కాంగ్రెస్ చీఫ్

ఓబీసీలను కుక్కలు అంటున్న బీజేపీకి దాని స్థానమేంటో చెప్పే సమయం వచ్చిందన్న పటోలే

పటోలే వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన బీజేపీ నేత కిరిట్ సోమయ

-మిగతా2లో

మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలే మరో వివాదానికి తెరలేపుతూ బీజేపీని కుక్కతో పోల్చారు. అకోలాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలోని మహా వికాస్ అఘాడీ ప్రభుత్వాన్ని పడగొట్టిన బీజేపీని లక్ష్యంగా చేసుకుని మాటల దాడి చేశారు. మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తనను తాను దేవుడిగా భ్రమపడుతున్నారని విమర్శించారు. ఓబీసీ కమ్యూనిటీపై బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదన్న ఆయన.. "మిమ్మల్ని కుక్కలు అంటున్న బీజేపీకి అకోలా జిల్లాలోని ఓబీసీలు ఓటేస్తారా?" అని ప్రశ్నించారు. బీజేపీని ఇప్పుడు కుక్కలా మార్చే సమయం వచ్చిందని పేర్కొన్నారు.

## కర్నూలు 3 టౌన్ సిఐ- పి.శేషయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి జి.నాగముని.



**కర్నూలు నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్):–** కర్నూలు పట్టణం త్రీ టౌన్ కు నూతనంగా వచ్చిన సీఐ– పీ.శేషయ్య ను టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ న్యాయవాది జి.నాగముని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలమాల మెడలో వేసి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## మున్సిపాలిటీ చెత్తను కాల్చడంతో ప్రజలకు అనారోగ్యం



**నంద్యాల నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పి.వి నగర్ డంప్ యార్డ్ పొగలను భరించలేక పోతున్న వన్ టౌన్ పట్టణ ప్రజానీకం అనారోగ్యం పాలవుతున్నారని దూరప్రాంతాలకు తరలించాలని జిల్లా బి.సి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు చింతలపల్లె డిమాండ్ చేశారు. డంప్ యార్డ్ లోని దుర్గంధపు చెత్తను రాత్రి 8 నుండి తెల్లవారుజామున 5 వరకు కాల్చడం వల్ల ఆ మంటలో ద్వారా వచ్చే పొగలు నంద్యాల పట్టణ వన్ టౌన్ పరిధి ప్రాంతాలైన సంఘపేట, హరిజన పేట, పప్పులబట్టీ, సుంకులమ్మవీధి, పెద్ద బండ, చాకలి పేట, అంజుమన్ వీధి , చుక్క పేట, బైర్మల్ వీధి, మెయిన్ బజార్, బైటి పేట మొదలైన వీధుల్లోని ప్రజలు ఈ పొగను పీల్చడం వల్లే అనారోగ్య పాలవుతున్నారని, ఈ పరిధిలో మంత్రి ఫరూక్ వున్నను ఏమాత్రం పట్టించుకోకపోవడం విమర్శలకు దారి తీస్తోందని అన్నారు. కనుక డంప్ యార్డ్ ను తక్షణమే జనసంచారం, ఇల్లు లేని బయలు ప్రదేశాలకు తరలించాలని లేనిపక్షంలో బి.సి.సమాఖ్య , నంద్యాల పట్టణ బాధిత ప్రజల తరపున ఆందోళన చేస్తామని హెచ్చరించారు

## రేపటినుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**పాణ్యం (రిపబ్లిక్ న్యూస్):** రేపటినుండి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పాణ్యం శాఖ గ్రంథాలయ అధికారిణి భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె గ్రంథాలయంలో మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నెహ్రూ జయంతి ని పురస్కరించుకొని బాలల దినోత్సవం కార్యక్రమాలకు అంకురార్పణం చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 14న గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు, 15న పుస్తక ప్రదర్శన, 16వ తేదీన గ్రంథాలయ మూల వ్యవస్థాపకులు గురించి చర్చా వేదిక, మధ్యాహ్నం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 17వ తేదీన రాష్ట్రంలోని స్వాతంత్ర పోరాటం పై ప్రముఖుల స్వాతంత్ర్య సమరయోధులపై ప్రసంగాలు, 18వ తేదీన విద్యార్థులకు క్విజ్ పోటీలు విజయనికేతన్ పాఠశాలలో ,చిత్రలేఖన పోటీలు మధ్యాహ్నం కె ఆర్ ఆర్ హై స్కూల్ నందు, 19వ తేదీన మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరూ ప్రస్తుతం అమ్మాయిలపై వేధింపులపై చర్చావేదికలు, 20వ తేదీ నాడు ముందు రోజులలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానము, ముగింపు వేడుకలు, సాంస్కృతి కార్యక్రమాలు, నిర్వహిస్తున్నట్లు శాఖా గ్రంథాలయ అధికారిణి తెలిపారు.

## అవినీతికి పాల్పడితే విధుల నుంచి తొలగిస్తాం

### - ఉపాధి హామీ పథకం పీడీ జనార్దన్ రావు



**మహానంది, నవంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):ఎ** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో ఎవరైనా అవినీతికి పాల్పడితే విధుల నుంచి తొలగిస్తామని ఉపాధి హామీ పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్ జనార్దన్ రావు హెచ్చరించారు. బుక్కాపురం గ్రామంలోని పొదుపులక్ష్మీ భవనం ప్రాంగణంలో 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో జరిగిన 878 పనులకు గాను రూ.6,17,90,411 నిధులు వెచ్చించామన్నారు. అందులో భాగంగా వివిధ గ్రామాల్లో జరిగిన తప్పిదాల్లో రూ.29,121 రికవరికి ఆదేశించామన్నారు. ఉపాధి పథకంలో పనిచేసే సిబ్బందిపై అవినీతి ఆరోపణలు వస్తే విధుల నుంచి తొలగిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలకు వాటి ఫలాలను అందించాలన్నారు. పథకాల అమలులో నిర్లక్ష్యం లేకుండా లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీలు బాలాజీ నాయక్, అన్వరాబేగం, జిల్లా విజిలెన్స్ అధికారి షీబా, ఏపీఓ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఇంటింటి సర్వే

**బండి ఆత్మకూరు,నవంబర్ 12,( రిపబ్లిక్ న్యూస్):–** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హౌస్ ఓల్డ్ సర్వే బండి ఆత్మకూరు మండలంలో ముమ్మరంగా సాగుతోంది.ఇందులో భాగంగా పంచాయతీ సెక్రెటరీలు, వీఆర్వోలు,సచివాలయ సిబ్బంది, గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ఇంట్లో నివసిస్తున్న వారి వివరాలు సేకరిస్తున్నారు.మంగళవారం మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ సుబ్బారావు హౌస్ హెూల్డ్ సర్వేను పరిశీలించారు.సచివాలయ సిబ్బంది గ్రామంలో ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి వారి నివసిస్తున్న ఇంటిని జియో టాకింగ్ చేసి కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరితో వేలిముద్ర తీసుకుంటున్నారు.ఇప్పటివరకు మండల వ్యాప్తంగా సుమారు 25 శాతానికి పైగా సర్వే పూర్తయినట్లు అధికారులు తెలిపారు.కాగా ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఇంటింటి సర్వేను పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.



# పంటల సస్యరక్షణ పద్ధతులు పాటించండి

## సేంద్రియ ఎరువులు వాడితే అధిక దిగుబడిసాధ్యం

**విజయనగరం ప్రజా రిపబ్లిక్ న్యూస్:** పంటల సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే మరియు సేంద్రియ ఎరువులు ఎక్కువగా వాడితే రైతన్నలకు అధిక దిగుబడి సాధించేందుకు సాధ్యమవుతుందని షణ్ముఖ అగ్రిటెక్ సంస్థ రీజినల్ మేనేజర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ పడాల సుధీర్, బొత్స శంకర్ తదితరులు అన్నారు.

మంగళవారం శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాలో రాజాం నరసన్నపేట మండలాల పరిధిలోని గ్రామాల్లో రైతు సోదరులకు సేంద్రియ ఎరులపై అవగాహన సదస్సునిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థ రైతుసోదరులకుగత14సంవత్సరాలుగానాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. మా యొక్క ఉత్పత్తులైన ల్యాండ్ మైన్, టైజన్, గార్డియన్,వామ్ గోల్డ్, కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్,టెర్మినేటర్ 11, తేజస్ ప్లస్,తేజల్ ,మోక్ష ,గార్డియను, సూక్ష్మ పోషకాలైన భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన కీ అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన అలాగే ఏకలవ్య వాడి అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. రైతన్నలు రసాయనిక ఎరువులు వాడటం పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు.



రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారం తగ్గడంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయం భూసార పరీక్షల్లో వెల్లడైందన్నారు కావున సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడి తో భూమిసారవంతంగాతయారవ్వడమే కాక పంట దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారన్నారు.మంగళవరం వివిధ గ్రామలాల్లో రాజాం మరియు నరసన్నపేట , చీపురుపల్లి మండలం వ్యవసాయ పంట పొలాల్లో పర్యటించి రైతులకు మొక్కజొన్న , వరి, కురగాయల పంటల పై వచ్చే చీడపీడల గురించివివరించడం జరిగిందన్నారు. కంపెనీ ఉత్పత్తులను గురించిరైతులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో రీజినల్ మేనేజర్ శ్రీనివాసు రావు సర్ , అశిసేటెంట్ సేల్స్ మేనేజర్ పడాల సుధీర్ సర్ , సేల్స్ ఆఫీసర్ బొత్స శంకర్ సర్ , సేల్స్ ఆఫీసర్ గణేష్ సర్ , డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బీ పవన్ కుమార్, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నాలుగు కేంద్రాలలో మంగళ కైసిక ద్వాదశి వేడుకలు.

### గోవిందుడు అందరివాడు అని తెలుపుటకే మంగళకైశిక ద్వాదశి వేడుకలు.

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.

**నంద్యాల, నవంబర్ 12, రిపబ్లిక్ న్యూస్ ::** భగవంతుడు జాతి, కుల, మత, వర్ణ, వర్గ, లింగ, ప్రాంత భేదాలకు అతీతుడని, ఆయన భక్త సులభుడని, నిర్మలమైన హృదయం ఎక్కడ ఉంటుందో అక్కడ ఉంటాడని తెలుపుటకే తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార



పరిషత్ ఆధ్వర్యంలో మంగళకైశిక ద్వాదశి వేడుకలు నిర్వహిస్తున్నదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నంద్యాల మండలం పొన్నాపురం, ఆళ్ళగడ్డ ఎస్సీ కాలనీ, గూడూరు ఎస్సీ




కాలనీ, కల్లూరు మండలం పర్ల లోని ఎస్సీ కాలనీలలో బుధవారం ఉదయం 9 గంటల నుండి శ్రీ వేంకటేశ్వర స్వామి హెూమం, సహస్రనామార్చన, నామ సంకీర్తన, మాల దాసరి వృత్తాంతం కథాగానం, భక్తులందరికీ తీర్థ ప్రసాద వినియోగం మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఏ వి ఆర్ లో ఘనంగా అబ్దుల్ అలీ జయంతి వేడుకలు



**ఆళ్లగడ్డ రిపబ్లిక్ న్యూస్ ::** బర్డ్ మ్యాన్ ఇండియా పద్మ విభూషణ్ గ్రహీత రాజ్యసభ సభ్యుడు సలీం మొయి జద్దిన్ అబ్దుల్ ఆలీ జయంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మ ఆళ్లగడ్డ నియోజవర్గం అధ్యక్షులు టి అమిర్ భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డంలోని ఏవిఆర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ప్రిన్సిపాల్ ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తో కలిసి భారత దేశ మొదటి పక్షి శాస్త్రవేత్త డాక్టర్ సలీం అలీ చిత్రపటానికి పూలమాల అర్పించి డాక్టర్ సలీం అలీ అమర్ రహే, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ఘనమైన నివాళి అర్పించారు సందర్భంగా అమిర్ భాష మాట్లాడుతూ భారతీయ వన్యప్రాణుల పకృతి దృశ్యం మరియు భారతదేశంలోని పక్షుల జ్ఞానం మరియు ఆవాసాల గురించి భారతదేశ మొదటి పక్షి శాస్త్రవేత్త డాక్టర్ సలీం అలీ తన భార్య తెహిమినా వేగంతో పది సంవత్సరాలు భారతదేశ అంతట విస్తృత సర్వేలు చేసి బుక్ ఆఫ్ ఇండియన్ బర్డ్స్ రాసి 1941 వ సంవత్సరంలో ప్రపంచానికే అందించి భారతీయుల గుండెల్లో చిరస్మనీడిగా నిలిచిపోయాడు పర్యావరణాన్ని కాపాడుకోవడం పక్షులను కాపాడుకోవడం భారతీయుల ప్రతి ఒక్కరి బాధ్యత డాక్టర్ సలీం అలీ మార్గదర్శి వారి ఆశయాలకు ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన ఘనమైన నివాళి వారు ప్రభుత్వం నుండి పద్మ



విభూషణ్ పద్మభూషణ్ కాకుండా ఎన్నో అవార్డులు బ్రిటిష్ వారు కూడా అవార్డు ఇచ్చి గౌరవించిన గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ సలీం అలీ మునయ్య కిషోర్ అమీర్ రవి అంజలి నిరోషా శివ పాపయ్య అబ్దుల్ రెహమాన్ విజయ్ కుమార్ ప్రేమ్ శ్రావణి శ్యామల పాల్గొన్నారు

# రైతన్నలకు వరప్రదాయని సేంద్రియ ఎరువులు

### సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాలపై అవగాహన సదస్సు ఏరియా సేల్స్ మేనేజర్ నరసింహారావు , సేల్స్ మేనేజర్ రవీంద్రబాబు

**పల్నాడు జిల్లా రిపబ్లిక్ న్యూస్ :** సేంద్రియ ఎరువులు తద్వారా వాటి ప్రయోజనాలపై రైతన్నలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని మంగళవారం పల్నాడు జిల్లా వినుకొండ మండలం నీళ్ల గంగవరం గ్రామంలో రైతు సోదరులకు షణ్ముఖ అగ్రిటెక్ సంస్థ అసిస్టెంట్ ఏరియా సేల్స్ మేనేజర్ నరసింహారావు సేల్స్ ఆఫీసర్, రవీంద్రబాబు, మార్కెటింగ్ ఇన్చార్జి బిల్లా నవీన్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో వారు రైతులతో మాట్లాడుతూరైతులు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమి సారవంతంగా తయారవ్వటమే కాక పంటలఅధిక దిగుబడి పేరిగి రైతన్నలు అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థ రైతుసోదరులకుగత14సంవత్సరాలుగానాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. మా యొక్క ఉత్పత్తులైన

వామ్ గోల్డ్, కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్,టెర్మినేటర్ 11, తేజస్ ప్లస్,తేజల్ ,మోక్ష ,గార్డియను, సూక్ష్మ పోషకాలైన భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన కీ అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన అలాగే ఏకలవ్య వాడి అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. రైతన్నలు రసాయనిక ఎరువులు వాడటం పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారం తగ్గడంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయం భూసార పరీక్షల్లో వెల్లడైందన్నారు కావున సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడి తో భూమిసారవంతంగాతయారవ్వడమే కాక పంట దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారన్నారు.మంగళవరం నీలగంగవరం గ్రామం వినుకొండ మండలం వ్యవసాయ పంట పొలాల్లో పర్యటించి రైతులకు మిర్చి వరి, కురగాయల పంటల పై వచ్చే చీడపీడల గురించివివరించడం జరిగిందన్నారు. కంపెనీ ఉత్పత్తులను గురించిరైతులకు తెలియజేసారు.



ఈకార్యక్రమంలో సేల్స్ ఆఫీసర్ వి.రవీంద్ర లు సీనియర్ల డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బీ బిల్లా నవీన్ , పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆరు కేసులు నమోదు

**మహానంది,నవంబరు12,(రిపబ్లిక్ న్యూస్)**

మహానంది మండలంలో నవంబర్ ఒకటో తేదీ నుంచి నేటి వరకు ఆరు కేసులు నమోదు చేసినట్లు నంద్యాల ఎక్సైజ్ ఎస్సై బ్రహ్మయ్య మంగళవారం పేర్కొన్నారు. మండలంలోని బుచ్చమ్మ తోట లో రెండు సారా విక్రయ దారులపై మరియు మసీదుపురం, సీతారామపురం ,గాజులపల్లి ఆర్ఎస్, మహానంది తదితర గ్రామాల్లో ఒక్కొక్క కేసు ప్రభుత్వ మద్యం విక్రయాలు సాగిస్తున్న బెల్ట్ షాపు నిర్వాహకులపై నమోదు చేసినట్లు తెలిపారు. బుక్కాపురం గ్రామం వద్ద ఒక గుడి సమీపంలో ఉన్న మద్యం షాపును రెండు మూడు రోజుల్లో మరికొంత దూరంలోని మరో ప్రాంతానికి తరలించనున్నట్లు తెలిపారు. ఈనెల 15వ తేదీ వరకు తాత్కాలికంగా అక్కడ నిర్వహించుకోవడానికి అనుమతులు ఉన్నట్లు తెలిపారు. మద్యం షాపు సమీపంలో ఉన్న గుడి దేవాదాయ శాఖ గుర్తింపులో లేదని తెలిపారు. మండలంలో ఉన్న మూడు మద్యం షాపుల కు సంబంధించి ఎలాంటి పర్మిట్ రూముల కు అనుమతులు లేవని మద్యం షాపుల చుట్టూ బహిరంగ ప్రదేశాలు మద్యం సేవించే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని ఇప్పటివరకు అలాంటి చర్యలు తీసుకోలేదని త్వరలో చేపట్టబోతున్నట్లు ఎక్సైజ్ ఎస్సై బ్రహ్మయ్య తెలిపారు. బెల్ట్ షాపులపై దాడులకు సంబంధించి ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేశామన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయండి.



**రోజు 50 సీసీ రోడ్ల నిర్మాణ పనులు గ్రౌండింగ్ కావాలి.**

**సాధించాలనే తపన ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**నంద్యాల ప్రతినిధి, నవంబరు12, రిపబ్లిక్ న్యూస్ ::**

పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలలో శంకుస్థాపన చేసిన 1026 సిసి రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పంచాయతీరాజ్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సిసి రోడ్ల నిర్మాణ పనులపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు, ఈఈ రఘురామిరెడ్డి, డిఈ, ఏఈలు, సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు జిల్లాలో 1023 సీసీ రోడ్లు, 3 బీటీ రోడ్లను దాదాపు 86 కోట్ల రూపాయలతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు పంచాయతీరాజ్



సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సిమెంట్ రోడ్ల నిర్మాణాల పనుల్లో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నత విద్యను అభ్యసించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లుగా ఎంపిక అయ్యారని... చేయాలన్న తపన ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదని చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు పూర్తి స్థాయి శ్రద్ధ పెట్టాలన్నారు. అన్ని పారామీటర్లలో జిల్లాను మొదటి ఐదు స్థానాల్లో ఉంచేందుకు ప్రయత్నించాలన్నారు. చేపట్టిన నిర్మాణ పనులను మొక్కుబడి రీతిలో కాకుండా పూర్తి చేయాలన్న తపనతో పనిచేసి మీ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పురమాయించిన పనులు నిర్ణీత వ్యవధిలో పూర్తయితే ప్రయోజనం ఉంటుంది కానీ ఆలస్యంగా చేస్తే ఎలాంటి గుర్తింపు ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే సిమెంట్ రోడ్ల నాణ్యత కాల పరిమితి 30 సంవత్సరాల ఉంటుందని నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. రోడ్లతో పాటు సైడ్ డ్రైన్ లనుకూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో హర్టికల్చర్ ప్లాంటేషన్, లేబర్ బడ్జెట్, అపార్ ఐడి, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, జాతీయ రహదారుల భూసేకరణ, తదితర పారామీటర్ల ప్రగతిలో వెనుకబడి ఉన్నామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించి 1026 పనులలో 284 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని నిర్మాణాల ప్రగతి ఆశించిన రీతిలో లేదని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ చివరి తేదీ నాటికి అన్ని రోడ్లు పూర్తి కావాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేస్తూ రోజువారి లక్ష్యాన్ని కేటాయించారు. ఏజెన్సీలు, సిమెంటు, ఇసుక ఇతర మెటీరియల్ ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. రెండు రోజుల్లో రోడ్డు నిర్మాణ పని పూర్తవుతుందని... కేటాయించిన లక్ష్యాన్ని



అధిగమించేందుకు పూర్తిస్థాయి శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆళ్లగడ్డలో 240 రోడ్డు నిర్మాణ పనులకు గాను 46 పనులు గ్రౌండింగ్ అయ్యాయని రోజుకు 10 పది పనుల చొప్పున గ్రౌండ్ కావడంతో పాటు ఇదివరకే గ్రౌండింగ్ అయిన పది పనులు పూర్తి కావాలని కలెక్టర్ లక్ష్యాన్ని నిర్దేశించారు. అలాగే నంద్యాలలో 101 పనులకు గాను 20 పనులు గ్రౌండింగ్ అయ్యాయని రోజుకు 5 పనులు, పాణ్యం నియోజకవర్గంలో 71 పనులకు గాను 24 గ్రౌండింగ్ అయ్యాయని రోజుకు 3 పనులు, శ్రీశైలంలో 162 పనులకు గాను 34 గ్రౌండింగ్ అయ్యాయని రోజుకు 9 పనులు, బనగానపల్లెలో 145 పనులకు గాను 75 పనులు గ్రౌండింగ్ అయ్యాయని రోజుకు 8 పనులు, డోన్ లో 64 పనులకు గాను 23 పనులు గ్రౌండింగ్ అయ్యాయని రోజుకు 3 పనులు, నందికొట్కూరులో 236 పనులకు గాను 56 గ్రౌండింగ్ అయ్యాయని రోజుకు 12 పనుల చొప్పున ప్రతిరోజు 50 పనులు గ్రౌండింగ్ కావడంతో పాటు ఇదివరకే చేపట్టిన 50 నిర్మాణ పనులు పూర్తికావాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈనెల 23 వ తారీఖున పూర్తి అయిన పనులను స్థానిక ప్రజాప్రతినిధులచే ప్రారంభోత్సవాలు నిర్వహించుకోవాలన్నారు. ఈ నెలాఖరులోగా ఇసుక డిపోలకు మినరల్ డిపో లైసెన్స్ లు మంజూరు చేసి ఇసుక స్టాక్ పెడతామని బల్క్ బుకింగ్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామన్నారు. సీసీ రోడ్ల నిర్మాణాల ప్రగతికి సంబంధించి ప్రతి గురువారం కేటాయించిన లక్ష్యం పైననే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రగతిని సమీక్షిస్తానన్నారు. చేపట్టిన నిర్మాణ పనులపై నిఘా ఉంటుందని సీఎం ప్రత్యక్షంగా పర్యవేక్షించి సమీక్షించే అవకాశం ఉందన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సిసి రోడ్ల నిర్మాణ పనులను చాలెంజె గా తీసుకొని లక్ష్యాన్ని మించి అధిగమించాలని కలెక్టర్ ఆదేశించారు.

# సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచండి.

**ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందించండి.**

**విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పించండి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల,నవంబర్ 12, రిపబ్లిక్ న్యూస్. ::** జిల్లాలోని 86 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వసతి గృహాల సంక్షేమ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ఎస్సీ, బిసి రెసిడెన్షియల్, మైనారిటీ రెసిడెన్షియల్, గురుకులాల అధికారులు, వసతి గృహాల సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో పిల్లలను చదివించేందుకు పంపిస్తున్నారని వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత, మంచి అలవాట్లపై అవగాహన కల్పించడం, విద్యాబుద్ధులు నేర్పించడంపై సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ



తీసుకోవాలని ఆదేశించారు. గతంలో తాను కొన్ని వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశానని అపరిశుభ్ర వాతావరణం, మెనూ ప్రకారం ఆహార పదార్థాలు లేకపోవడం, టాయిలెట్లు పరిశుభ్రంగా లేకపోవడం, కొన్ని చోట్ల టాయిలెట్లే లేకపోవడం గమనించానని... అత్యంత దయనీయ పరిస్థితులలో వసతి గృహాలు నెలకొన్నాయన్నారు. హాస్టలల్లో ఉన్న వసతులతోనే పరిశుభ్రంగా వుంచడంతో పాటు కనీస మౌలిక వసతుల ఏర్పాటుపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను ఖచ్చితంగా పిల్లలకి ఇవ్వాలని... ఇందులో తేడాలోస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మరుగుదొడ్లు, టాయిలెట్లను శుభ్రంగా ఉంచడంతోపాటు పారిశుద్ధ చర్యలు ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు చదువులో నైపుణ్య మెళు



కువలను పెంపొందించి ఉత్తీర్ణత శాంతాన్ని పెంచేందుకు కృషి చేయాలని సంక్షేమ అధికారులను ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాలలో ప్రహరీ గోడలు, ఆర్వో ప్లాంట్లు, సివిల్ వర్క్ లు , పాత బిల్డింగులు, స్టాప్ క్వాటర్స్ లేవని రకరకాల సమస్యలు చెబుతున్నారని ఇందుకు సంబంధించిన దస్త్రాలు గత నాలుగు నెలల నుండి ఒక ప్రతిపాదన కూడా కలెక్టరేట్ నుండి ప్రధాన కార్యాలయాలకు వెళ్లలేదని తెలియజేస్తూ సంబంధిత సమస్యల ప్రతిపాదనలను మూడు రోజులలో తనకు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న సిఎస్ఆర్ నిధులతో త్రాగునీటి వసతి, టాయిలెట్ల నిర్మాణాలను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి వసతులు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బిసి వెల్ఫేర్ అధికారి ముస్తక్ అహమ్మద్, ఐటిడిఎ పిఓ వెంకట శివప్రసాద్, బిసి రెసిడెన్షియల్ వెల్ఫేర్ కన్వీనర్ ఫ్లోరా, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి, అన్ని ప్రభుత్వ వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి హోటల్స్, రెస్టారెంట్ లలో విస్తృత తనిఖీలు.



**తిరుపతి నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్):**, ఆహార భద్రత పరిరక్షణ అధికారులు కేటీ రోడ్ లోని హోటల్స్ ను తనిఖీలు నిర్వహించడం జరిగినది. కొన్ని హోటల్స్ లలో విక్రయించే బిర్యాని,గోబీ నూడిల్స్, చికెన్ తో తయారు చేసే వివిధ రకాల వంటకాలలో ఆకర్షణీయంగా ఉండటానికి నిషేధిత రంగులు, రుచికరంగా ఉండటానికి చైనా సాల్ట్ లాంటివి వాడటం, ఫ్రిడ్జ్ లో ఉంచిన, కుళ్ళిన మాంసము, బూజు పట్టిన మాంసం ఉండటం అది వినియోగదారుల కోరినప్పుడు అప్పటికప్పుడే వేడి చేసి విక్రయించడం గమనించడం జరిగింది.వంటశాలలో కూడా అపరిశుభ్రంగా ఉండటం గుర్తించి వారిపై కేసులు రాసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని,

ఈ తనిఖీల కార్యక్రమంలో తిరుపతి ఆహార భద్రత పరిరక్షణ అధికారి మద్దిలేటి , జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు,

పి. రాజారెడ్డి మాట్లాడుతూ హోటల్ యజమానులు కేవలం లాభాపాక్షితో కాకుండా నైతిక విలువలు కూడా పాటించాలని మీరు అడిగిన ధరలకు కొంటున్న వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని,ప్రజల ఆరోగ్యా లతో చెలగాటాలాడుద్దని కోరారు. ఆరోగ్యానికి హాని కలిగించే నిషేధిత రంగులు. రసాయనాలు,నిల్వ ఉంచిన, కుళ్ళిన ఆహార పదార్థాలు విక్రయిస్తే ఆహార భద్రత ప్రమాణాల చట్టం 2006 ప్రకారం లక్ష రూపాయల నుండి ఐదు లక్షల వరకు జరిమానా తో పాటు కఠినమైన ఆరు నెలలు జైలు శిక్ష ఉంటాయని ఇది ప్రతి యాజమాన్యం గుర్తుంచుకొని వ్యవహరించాలని కోరారు.

ఇలాంటి ఆహార పదార్థాలు తినడం వల్ల కొంతమందికి చర్మవ్యాధులు,తలనొప్పి, బుద్ధి మందగించడం ,ఉబకాయము, రక్తపోటు,మధుమేహము, ప్రమాదకరమైన లివర్ క్యాన్సర్ లాంటి వ్యాధులు వస్తాయని ప్రతి వినియోగదారులు



అప్రమత్తంగా ఉండాలని, ఇటువంటి హోటల్స్ ను బహిష్కరించి, నాణ్యత ప్రమాణాల గల హోటల్స్ లో భుజించాలని కోరారు.ఈ తనిఖీ లలో జిల్లా వినియోగదారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసులుఉపాధ్యక్షులు, ఆర్ఎస్ చంద్రశేఖర్, ప్రతినిధులు దేవేంద్ర ,గిరి, శాఖ సిబ్బంది సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పి రాజారెడ్డి, అధ్యక్షులు

జిల్లా వినియోగదారుల సంఘం, తిరుపతి,

ఫోన్, 9393620066కి సంప్రదించాలని కోరారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నేత్రదానం చేసి ఇద్దరి జీవితాల్లో వెలుగును నింపిన పసుపుల సత్యనారాయణ

## ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో నేత్రదానము చేయించిన పసుపుల సత్యనారాయణ గారి కుమారులు





**నంద్యాల నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్):** మంగళవారం నంద్యాల పట్టణంలో ఎన్జీవోస్ కాలనీ నందు నివాసం ఉంటున్న పసుపుల సత్యనారాయణ స్వర్గస్తులయ్యారు, వీరి కుమారులైన పసుపుల రవి, సుధాకర్, వెంటనే స్పందించి కుటుంబ సభ్యులతో సంప్రదించి మన తండ్రిగారి శరీరము కాళీ బూడిద అయ్యేదానికంటే నేత్రదానం చేస్తే ఇద్దరికీ చూపును ప్రసాదించిన వారము అవుతామని కుటుంబ సభ్యులతో చర్చించి ఈ విషయాన్ని నంద్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ , యోగా గురువు అయిన కండే ఆనంద్ గురూజీ కి తెలియజేయగా వెంటనే ఈ విషయాన్ని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి కి తెలిపి కర్నూల్ నుండి రెడ్ క్రాస్ ఐ టెక్నీషియన్స్ ను పిలిపించి సత్యనారాయణ గారి నేత్రాలను సేకరించడం జరిగినది.

ఈ సందర్భంగా ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ కండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా తమ కుటుంబ సభ్యులు గానీ బంధుమిత్రులుగాని మరణించినప్పుడు వారి నేత్రాలను ఐ బ్యాంకుకు సమర్పించిన యెడల వారు వాటిని భద్రపరిచి అందులకు ఆపరేషన్ ద్వారా చూపులు ప్రసాదించడం జరుగుతుంది అన్నారు ఇలా సేకకరించిన నేత్రాలను హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ హాస్పిటల్కు పంపడం జరుగుతుందని , ఇప్పటికి ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ నందు 50 వేల మందికి పైగా ఆపరేషన్ చేసి అంతత్వాన్ని తొలగించడం జరిగిందని, ప్రపంచంలోనే అత్యధికంగా ఆపరేషన్ చేసి అందత్వ నివారణకు కృషిచేసిన ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ వారికి అవార్డు కూడా ఇవ్వడం జరిగింది, ఇప్పటికీ మనం నంద్యాల పట్టణంలో నేను రెడ్ క్రాస్ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 11 మందితో నేత్రదానం చేపించడం జరిగిందన్నారు , అంటే 22 మందిని కి మన నంద్యాల పట్టణం ద్వారా చూపును ప్రసాదించిన వాళ్ళం అయ్యాం, నేను బాధ్యత చేపట్టిన సుమారు మూడు నెలల కాలంలో అవయవ దానంపై అవగాహన కల్పించగా ఇప్పటికీ 19 మంది నేత్రదానం చేస్తామని ముందుకు వచ్చారు, కానీ వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని 11 మందితో నేత్రదానం చేపించడం జరిగింది. దీనికి అంతటికి సహకరించిన, సమాచారాన్ని చనిపోయిన బంధుమిత్రులకు తెలియజేస్తున్న ఆయుష్ యోగ సేవా సమితి సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను, సత్యనారాయణ ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు కూడా ఇలా నేత్రదానం చేస్తూ సాటి మనిషికి ఉపయోగపడే విధంగా అందరినీ ప్రోత్సహిస్తూ వీలైనంతవరకు మనం కూడా అంధత్వ నివారణలో పాలుపంచుకోవాలని తెలియజేశారు.

ఈ సందర్భంగా నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ నేత్రదానం చేసిన పసుపుల సత్యనారాయణ కుమారులను అభినందిస్తూ, ప్రతి ఒక్కరు కూడా చనిపోయిన తర్వాత నేత్రదానము చేసేటందుకు ముందుకు రావాలని, ప్రతి ఒక్క కుటుంబ సభ్యుడు సత్యనారాయణ ఆదర్శంగా తీసుకొని, అంధత్వ నివారనలో రాష్ట్రంలోనే నంద్యాల పట్టణంను ఆదర్శంగా తీసుకునే విధంగా మనము చైతన్యపరిచి ఏ ఒక్కరి మరణానంతరం వారి నేత్రాలు బుగ్గిపాలు కాకుండా ఇద్దరికీ చూపును ప్రసాదించే మహాభాగ్యాన్ని ఆ కుటుంబ సభ్యులకు కలిగించాలని, అలాగే బాధ్యతలు స్వీకరించిన మూడు నెలల కాలంలోనే ఎంతోమందికి అవయవదానంపై అవగాహన కల్పిస్తూ బాధ్యతాయుతంగా సమాజానికి సేవ చేస్తున్న యోగా గురువు అయిన కండే ఆనంద్ గురూజీ గారిని అభినందించారు

వీరి కుమారులు పసుపుల రవి కుమార్ మాట్లాడుతూ మా తండ్రిగారు శారీరకంగా మరణించినా కూడా భౌతికంగా ఇద్దరి ద్వారా మా తండ్రి ఈ ప్రపంచాన్ని చూడగలుగుతున్నాడని మాకు ఆనందంగా ఉంది, ఎందుకంటే మా తండ్రి శరీరం బూడిదపాలు కాకుండా ఇద్దరికీ చూపులు ప్రసాదించే అవకాశాన్ని మాకు కలిగించినందుకు ఆనంద్ గురూజీ గారికి రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి గారిని అభినందించారు

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మెంబర్ నాగేశ్వరరావు గారు, ఎన్ రామకృష్ణ గారు, పసుపుల రవి గారు, పసుపుల సుధాకర్ ,మోహన్, రాము తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయ వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



**బండి ఆత్మకూరు, నవంబర్ 12,( రిపబ్లిక్ న్యూస్):-**

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల గోడపత్రికను మండల విద్యాశాఖ అధికారి మోహన్ రెడ్డి ఆవిష్కరించారు.బండి ఆత్మకూర్ శాఖ గ్రంథాలయం నందు ఈనెల 14 నుంచి 20 తారీకు వరకు జరగనున్న 57వ గ్రంథాలయ వారోత్సవాల గోడ పత్రికను గ్రంధాలయ అధికారి మధు మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరింపజేశారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం వారోత్సవాల్లో భాగంగా 14న బాలల దినోత్సవం,15 న పుస్తక ప్రదర్శన, 16 న గ్రంథాలయ ఉద్యమ నాయకులను స్మరించు కోవడం, 17 న కవుల సమ్మేళనం, 18న విద్యార్థులకు వ్యాసరచన,చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.19 న మహిళా దినోత్సవం, 20 న ముగింపు కార్యక్రమంలో భాగంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం అంటే కార్యక్రమాలు వీటిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనాలని కోరారు.వీరితోపాటు పాఠకులు, గ్రామ పెద్దలు పాల్గొని వారోత్సవాలను విజయవంతం చేయాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది హుస్సేన్ శెట్టి పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com